



19.2 అడుగులకు చేరిన 'రాళ్లపాడు' నీటిమట్టం

ప్రజాశక్తి - లింగసముద్రం: గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు రాళ్లపాడు ప్రాజెక్టు నీటిమట్టం గురువారం రాత్రి 7 గంటలకు 19.2 అడుగులకు చేరింది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షానికి నీరు చేరుతున్నట్లు ప్రాజెక్టు ఎఇ చంద్రమౌళి తెలిపారు. రాళ్లపాడు ప్రాజెక్టుకు మన్నేరు,ఉప్పుటేరు నుంచి 550 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరు తున్నట్లు తెలిపారు. ఎగువ ప్రాంతంలో నీటి ప్రవాహం ఉండడంతో నీటిమట్టం పెరిగే అవకాశముందని తెలిపారు. ప్రాజెక్టు వద్ద అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అంత అధికారులు ఈఇపాటికి ఆదేశాలు జారీ చేశారు.మన్నేరు పరివాహక ప్రాంతంలోని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.


రాళ్లపాడు ప్రాజెక్టు

'సింహపురి'లో

మార్క్సిస్టు పార్టీకి బలమైన పునాది

సుందరయ్య, జక్కా వెంకయ్య కీలక పాత్ర - రేపటి నుంచి సిపిఎం జిల్లా మహాసభలు

ప్రతినిధి

భారత కమ్యూనిస్టుపార్టీ మార్క్సిస్టు (సిపిఎం) నెల్లూరు జిల్లాలో బలమైన రాజకీయపార్టీ. కార్మికులు, కర్షకులు, కష్టజీవులు, విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, మహిళలు ఒక్కరేమిటి అన్ని వర్గాల ప్రజల సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. జిల్లాలో కమ్యూనిస్టుపార్టీ పునాది వేయడంతోపాటు, సిపిఎం ఏర్పడిన తరువాత దానిని బలమైన ఉద్యమంగా తీర్చిదిద్దడంలో ఎందరో నేతలు కృషి ఉంది. దక్షిణ భారత కమ్యూనిస్టు నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య, సింహపురి ఉద్యమ నిర్మాత జక్కా వెంకయ్య పాత్ర కీలకం. ఆనాటి నేతల ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లి నేడు ఆపార్టీ ముందుకు వెళుతోంది. ఈనెల 7,8 తేదీల్లో సిపిఎం జిల్లా మహాసభలు ఇందుకూరుపేటలో ఘనంగా నిర్వహిస్తున్నారు. నూతన ప్రభుత్వంలో ఆపార్టీ పోరాటాలకు రూపమిచ్చేందుకు ఈ సభలో ఎంతగానో ఉపయోగపడనున్నాయి..

ప్రజాశక్తి-నెల్లూరు: నెల్లూరు జిల్లా రాజకీయ చరిత్రలో సిపిఎం పాత్ర ఎంతో గొప్పది. ఇక్కడ జరిగిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో ఆపార్టీ ఉంది. కూలీ రేట్లు, రైతాంగ పోరాటాలు, భూ పోరాటాలు, ఉపాధి పోరాటాలు, ఇలా ఎన్నో విజయాలు ఆపార్టీ సొంతం. పేద ప్రజలకు ఏ కష్టమొచ్చినా బాలాజీనగర్‌లోని సిపిఎం కార్యాలయం గుర్తుకు వచ్చేలా నాయకులు ఇక్కడపార్టీని తీర్చిదిద్దారు. ఇందులో ప్రథమంగా దక్షణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్యను చెప్పుకోవాలి. జిల్లాలోని విడవలూరు మండలం, అలగాని పాడులో 1913 మే 1న జన్మించారు. నెల్లూరు జిల్లాతోపాటు, దక్షణ భారత దేశంలో పార్టీకి పునాది వేయడంలో ముఖ్య పాత్ర పోషించారు. వ్యవసాయ కార్మిక సంఘం ఏర్పాటు చేసి, కూలీపోరాటాలు చేశారు. కులవివక్షతపై పెద్ద పోరాటాలను నడిపారు. స్వాతంత్య్ర పోరాటంతోపాటు, కమ్యూనిస్టుపార్టీ ముందుకు తీసుకెళ్లడంలో ఆయన చేసిన పాత్ర వర్ణనాతీతం. నెల్లూరులో జన్మించిన ఆయన దేశస్థాయి నేతగా ఎదిగారు. ఎంపి, ఎంఎల్‌ఎ, సిపిఎం ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. నెల్లూరు జిల్లా పేరును దేశ నలుమూలల విస్తరింపచేశారు. ఇప్పటికీ సుందరయ్య నిరాడంబరత, నిజాయితీ, నిబద్ధత కథలు కథలుగా చెప్పుకుంటారు. అలాంటి గొప్ప నాయకుడిని దేశానికి అందించిన చరిత్ర నెల్లూరుకు ఉంది. సైకిల్‌పై పార్లమెంట్‌కు వెళ్లి కమ్యూనిస్టు ఇలా ఉంటారని చాటి చెప్పారు. ఆయన దేశ రాజకీయాల్లోకి వెళ్లి బిజీ అయిపోయారు. 1985 మే 19న తుదిశ్వాస విడిచారు. నెల్లూరు జిల్లా సిపిఎం ఎదుగుదలలో జక్కా వెంకయ్య ముందుంటారు. 1930 నవంబర్ 3 బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని దామరమడుగు గ్రామంలో జన్మించారు.2018 మే 29న తుదిశ్వాస విడిచారు. చిన్ననాటి నుంచి జాతీయ భావాలతోపాటు, కమ్యూనిస్టుపార్టీలో కీలకంగా వ్యవహరించారు. 1951 నుంచి ఆయన జిల్లాలో అనేక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచారు. 1957 నుంచి 1964 వరకు సర్పంచ్‌గా పనిచేసి దామర మడుగును అభివృద్ధి చేశారు. కమ్యూనిస్టుల పాలనలో గ్రామాలు ఇలా ఉంటాయని నిరూపించారు. 1963లో సిపిఎం పగ్గాలు తీసుకున్న ఆయన చివరి వరకు నిజాయతీగా కమ్యూనిస్టుగా గడిపారు. ఆదర్శనేత ఎదిగారు. జైలు జీవితం అనుభవించారు. 1985, 1994 అల్లూరు ఎంఎల్‌ఎగా పనిచేశారు. ప్రజా ప్రతినిధి ఇలా ఉండాలని ఆదర్శంగా నిలిచారు. ఇప్పటికీ జక్కా వెంకయ్యపేరు చెబితే అందరూ ప్రత్యేక గౌరవం ఇస్తారు. సిపిఎం నిర్వహించిన అన్ని పోరాటాల్లో ఆయన గొప్ప పాత్ర నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న రాజకీయ నేతలు పుచ్చలపల్లి సుందరయ్య, జక్కా వెంకయ్య పేర్లు చెబితే నాయకులు ఇలా ఉండాలని అన్ని పార్టీల నేతలు చెబుతారు. ప్రజా ఉద్యమాలు పునాది వేసి, సిపిఎంను నెల్లూరు జిల్లాలో బలమైన రాజకీయ పార్టీగా నిలిపారు. వీరితోపాటు ఎందరో మహను భావులు సిపిఎం ఎదుగుదలకు, ప్రజా పోరాటాలకు పునాది వేసిన వారు ఉన్నారు. అందులో డాక్టర్ పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి, శ్రీహరి, డాక్టర్ జెట్టి శేషారెడ్డి, టిపి బానురాజు, మస్సూర్, మాలకొండారెడ్డి, గోను చలపతి, చెంచయ్య, చిట్టేటి రమణారెడ్డి, ఐ.జనార్ధన్‌రెడ్డి, ఇంకా ఎందరో గొప్ప నాయకులు సిపిఎం ఎదుగుదలకు అనేక పోరాటాలు నిర్వహించారు. పార్టీని మంచి స్థాయికి తీసుకొచ్చారు. ఈనెల 7,8 తేదీల్లో సిపిఎం జిల్లా మహాసభలను ఇందుకూరుపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించనున్నారు. రెండు రోజులపాటు జరిగే ఈ మహాసభల్లో ఇప్పటి వరకు పార్టీ నిర్వహించిన పోరాటాలు సమీక్షించుకొని, భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయనున్నారు.


పుచ్చలపల్లి సుందరయ్య


జక్కా వెంకయ్య

ప్రజా సమస్యలపై

రాజీలేని ప్రజా పోరాటాలు

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజా సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు చేస్తున్న పార్టీ సిపిఎం అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. పార్టీ జిల్లా మహాసభలు ఈ నెల 7,8 తేదీల్లో రెండు రోజుల పాటు ఇందుకూరుపేట మండలలో జరగను న్నాయి. ఈ నేపథ్యంలో గురువారం నగరంలోని సిపిఎం జిల్లా కార్యాలయం నుంచి ప్రచార జాతాను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మహాసభల ప్రారంభం సందర్భంగా శనివారం సాయంత్రం భారీ ప్రదర్శన ఉంటుం దన్నారు. ఈ ప్రదర్శనలో జిల్లాలోని పార్టీ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. గత మహాసభల అనంతరం జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పలు ఉద్యమాలు, పోరాటాలు సిపిఎం చేసిందన్నారు. జెన్కో థర్మల్ విద్యుత్తు కేంద్రాన్ని ప్రయివేటీకరణ చేసేందుకు అప్పటి ప్రభుత్వం ఆలోచన చేస్తే కార్మిక, కర్షక, ప్రజా సంఘాలను కలుపుకోని పోరాటం నిర్వహించి అడ్డుకుందన్నారు. సోమశిల ప్రాజెక్టుకు సంబంధించిన హైలెవల్ కెనాల్ పనులు పూర్తి చేస్తే ఆరు మండలాలకు సంబంధించిన రైతులు తమ పొలాల్లో పంట సాగుబడి చేసేందుకు నీరు, ప్రజలు తాగేందుకు నీరు అందజేసేందుకు అవకాశాలు మెరుగుపడుతాయని పోరాటం చేసిందన్నారు. టిడ్కో ఇళ్లు అర్హులైన లబ్ధిదారులందరికీ పంపిణీ చేయాలని, పెన్నా నదీ పరివాహక ప్రాంత ప్రజలకు తాగేందుకు నాణ్యమైన నీటిని కార్పోరేషన్ నీటి సరఫరా చేయాలని, అంగన్‌వాడీల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం 42 రోజుల పాటు నిరాటం కంగా పోరాటాలు చేసిందన్నారు. కృష్ణపట్నం పోర్టుకు సంబంధించిన కంటైనర్ టెర్మినల్‌ను మరో ప్రాంతానికి తరలించడాన్ని సిపిఎం వ్యతిరేకిస్తూ ఉద్యమించిందన్నారు. రాబోవు కాలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి చేయాల్సిన పోరాటాలకు మహాసభల్లో కార్యా చరణ సిద్ధం చేసుకుని ముందుకు సాగుతా మన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జొన్నలగడ్డ వెంకమరాజు, మాదాల వెంకటేశ్వర్లు, కటారి అజయ్‌కుమార్, ఎం.మోహన్‌రావు, మూలి వెంగయ్య,టి.వి.వి ప్రసాద్,తుళ్లురు గోపాల్, అల్లంపాటి శ్రీనివాసులరెడ్డి,పి.సూర్యనారాయణ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మూలం రమేష్

నేటి నుంచి రెవెన్యూ సదస్సులు

నెల్లూరు :జిల్లాలో నేటి నుంచి జనవరి 8వ వరకు ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిం చనున్నట్లు కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ వెల్లడించారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహి స్తుందన్నారు. భూ సమస్యలకు సంబంధించిన అభ్యంతరాలను సద స్సులలో అధికారుల దష్టికి తీసుకు రావాలన్నారు. "మీ భూమి – మీ హక్కు" పేరుతో సదస్సులు జరుగుతాయన్నారు.

సైదాపురం: మండల పరిధిలో ఈనెల 6 నుంచి 30 తేదీ వరకు రెవెన్యూ సదస్సు నిర్వహి స్తున్నట్లు తహశీల్దార్ రమాదేవి తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రశంసా పత్రాలు అందజేత

నెల్లూరు : ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలనిజిల్లా యువజన అధికారి ఎ. మహేంద్రరెడ్డి అన్నారు. గురువారం ఆయన నెహ్రూ యువ కేంద్ర వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ సేవా దినోత్సవం నెహ్రూ యువ కేంద్ర కార్యాల యంలో నిర్వహించారు. ఉత్తమ సేవలు అందించిన 30 మంది స్వచ్ఛంద సేవా సంస్థలకు యువజన సంఘాలకు మహిళా సంఘా లకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ముఖ్య అతిథులుగా సెట్నాల్ సీఈవో శ్రీనివాసులు మహ మ్మద్ గయాజ్ పాల్గొన్నారు.రూడ్స్ చారిటబుల్ చైర్మన్ షేక్ రసూల్, పీ.హెచ్.సి హాస్పిటల్స్ కో ఆర్డినేటర్ కొండాపురం వెంకటేశ్వర్లు ఉన్నారు.

కందుకూరు ప్రాంతం జలమయం

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు ప్రాంతంలో వర్షాలు జోరుగా కురవడంతో కందుకూరు పట్టణంలోని అనేక ప్రాంతాలు జలమయ మయ్యాయి. కందుకూరు ఆర్టీసి బస్టాండ్‌ను వర్షం నీరు చుట్టుముట్టింది. ఆర్‌టిసి బస్టాండు చెరువును తలపిస్తోంది. ఎడతెరిపిలేని వర్షాల వల్ల కందుకూరుకి సమీపంలోని ఎర్ర వాగు ఉరకలెత్తుతూ ప్రవహిస్తుంది. దాంతో రాకపోకలకు అంత రాయం ఏర్పడింది. పట్టణంలోని సింహాద్రి నగర్, ఉప్పుచెరువు ,సుందరయ్య నగర్, జనార్ధన కాలనీ వంటి అనేక ప్రాంతాలు వర్షం నీటితో నిండి కనిపిస్తున్నాయి. వారానికి పైగా వర్షాలు కురవడంతో ఇళ్ల మధ్య నీరు చేరి ప్రజలకు అంటూ రోగాలకు నిలయాలుగా మారాయి. ఇప్పటికైనా వర్షాలు ఆగిపోతే బాగుంటుందని జనం కోరుకుంటున్నారు.


చెరువును తలపిస్తున్న కందుకూరు ఆర్‌టిసి డిపో ప్రాంగణం

ఎర్రవాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి : ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గంలో ప్రధాన రహదారి అయిన గుడ్లూరు వెళ్లే రహదారిలో కందుకూరుకు సమీపంలో కొద్దిపాటి వర్షానికి ఎర్ర వాగు ఉధృతంగా ప్రవహించి ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని, ఇక్కడ శాశ్వత పరిష్కారంగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాదలని కలెక్టర్ ఆనంద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. డిఎంఆర్‌ఎఫ్ నిధులు ద్వారా నూతన బ్రిడ్జి నిర్మాణం చేయాలని కోరారు.



రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

గ్రామీణ ప్రాంతాల్లో భూ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 6న నుంచి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులు జరుగుతాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఓ ప్రకటనలో కోరారు.ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాల కారణంగా నియోజకవర్గంలోని రాళ్లపాడు ప్రాజెక్టుకు 19 అడుగుల మేర నీరు చేరిందని,నీటిమట్టం బాగా పెరిగితే అధికారులు గేట్లు ఎత్తి విడుదల చేసే అవకాశముందని, ఈ నేపథ్యంలో మన్నేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంఎల్‌ఎ ఇంటూరి కోరారు.

పైప్‌లైన్ మరమ్మతుల పరిశీలన

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :గుడ్లూరు మండలంలోని పొట్లూరు సచివాలయంలోఎంపిడిఒ వై వెంకటేశ్వ రరావు తనిఖీ చేశారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని గ్రామ స్తులు కోరారు. పొట్లూరు గ్రామంలో రెండు రోజుల నుంచి ట్యాంక్ నుండి ఎస్టీ కాలనీకి వెళ్లే పైపులైను చెడిపోయిన కారణంగా వాటిని స్వయంగా ఎంపిడిఒ పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి సిహెచ్ లక్ష్మీలత, వెల్ఫేర్ అసిస్టెంట్ టి రాజేష్ .హౌసింగ్ ఏఈ. కె వెంకటేశ్వర్లు ఉన్నారు.



మహిళా సాధికారతకు కృషి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మహిళా సాధికారతకు ఆదాని ఫౌండేషన్ ప్రత్యేకంగా కషి చేస్తోందని ఫౌండేషన్ హెచ్ఒడి రాజేష్ రంజన్ పేర్కొన్నారు. గురువారం పచ్చళ్ల తయారీపై మహిళా సంఘాలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. రాజేష్ రంజన్ మాట్లాడుతూ కష్ణపట్నం గ్రామాల మహిళా సంఘాలకు అదానీ కష్ణపట్నం పోర్టు లిమిటెడ్, అదానీ ఫౌండేషన్, కష్ణపట్నం ఫార్మర్ ప్రొ డ్యూసర్ కంపెనీ లిమిటెడ్, పోలేం మ్మతల్లి మహిళా సంఘం, తిరుమలేశ్ స్వయం సహాయక సంఘం ఆధ్వ ర్యంలో గురువారం మసాలా ప్యాకేజి ంగ్, మార్కెటింగ్ శిక్షణ కార్యక్ర మం విజయవంతంగా నిర్వహిం చిం దన్నారు. కష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ కార్పొరేట్ ఎఫైర్స్ హెడ్ వేణు గోపాల్, అదానీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ హెడ్ కళ్యాణ్, కష్ణపట్నం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సిఇఒ వెంకటేశ్, కేపీఎఫ్‌సీఎల్ ట్రెజరర్ షేక్ షఫీ ఉన్నారు.



సచివాలయంలో నిలిచిన వర్షపు నీరు

ప్రజాశక్తి -గుడ్లూరు :గుడ్లూరులో గత నాలుగు రోజుల నుంచి వరుసగా కురుస్తున్న వర్షం వల్ల స్థానిక పంచాయతీ కార్యాలయం ఒకటో నెంబర్ సచివాలయంలోకి వర్షపు నీరు చేరింది. దీంతో ప్రభుత్వ ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఒకటో నెంబర్ సచివాలయం పరిధిలో ఉన్న ప్రజలు వివిధ రకాల సమస్యలపైకార్యాలయానికి వచ్చేవారు వర్షపు నీటి వల్ల ఇబ్బందులు పడ్డారు. స్థానిక విద్యా వనరుల కేంద్రం పక్కన వర్షపు నీరు నిలిచిపోయింది. ఈ సమస్యపై అధికారులు దష్టికి తీసుకెళ్లడంతో ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు పరిశీలించారు. ఎన్ ఆర్ జి ఎస్ ఎపిఒ అబ్దు ల్లానికి సూచించారు. మురుగునీరు నిల్వ లేకుండా చూడాలని ఆదేశించారు.

భూ సమస్యను పరిష్కరిస్తాం..

ప్రజాశక్తి -నెల్లూరు :మనుబోలు మండలం, వీరంపల్లి కి చెందిన తుమ్మల హైమావతమ్మ తన పొలాన్ని సరిహద్దు దారు ఆక్రమించారని సోమవారం కలెక్టరేట్‌లో ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించిన విషయంపై కలెక్టర్ ఒ.ఆనంద్ విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆర్ డి ఓ అనుషాను ఆదేశించారు.దీంతో ఆర్ డి ఓ వెంటనే స్పందించి తహశీల్దార్ సర్వేయర్ , సబ్ ఇన్స్పెక్టర్ను ఆ గ్రామానికి పంపి విచారణ చేయించామన్నారు. నీరు ఎక్కువగా ఉండటం వల్ల సర్వే చేయడానికి వీలు కలగడం లేదని ,నీరు తగ్గిన వెంటనే సర్వే చేసి సరిహద్దులు చూపించి భూమిని ఫిర్యాదు దారుకు ఇవ్వనున్నట్లు తెలిపారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

12న ప్రాజెక్టు కార్యాలయాల వద్ద ధర్నాలు

ప్రజాశక్తి-నెల్లూరు :అంగన్‌వాడీలు గత ఏడాది డిసెంబర్ 12న తమకు వేతనాల పెంపుదల చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ 42 రోజుల సమ్మె నిర్వహించి దాదాపుగా ఏడాది పూర్తి కావస్తున్నా ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడంతో తిరిగి ఆందోళన బాటపట్టనున్నట్లు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ పేర్కొంది. గురువారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో అంగన్‌వాడీల ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎస్‌కె రెహానాబేగం, వై సుజాతమ్మ మాట్లాడారు. అంగన్‌వాడీ వర్కర్ల హెల్పర్ల , మినీ లకు సంబంధించిన సమస్యల సాధన కోసం అందరూ కలిసి ఐక్యంగా గళమెత్తాలని రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందన్నారు. ఆ పిలుపులో భాగంగా నెల్లూరులోని 12 ప్రాజెక్టులలో డిసెంబర్ 12న పెద్ద ఎత్తున ప్రదర్శనలు ధర్నాలు చేయనున్నట్లు తెలిపారు. ధర్నా అనంతరం అన్ని ప్రాజెక్టుల సిడిపిఓలకు తమ సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా హెల్పర్ల ప్రమోషన్లు సక్రమంగా జీఓ ప్రకారం ఇవ్వాలని కోరుతూ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు , అంగన్వాడి యూనియన్ ఆఫీస్ బేరర్స్ కే ప్రమీల , మస్తానమ్మ, సంపూర్ణమ్మ, కామాక్షమ్మ, మల్లెమ్మ, తదితరులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న అంగన్‌వాడీ వర్కర్స్ అండ్స్ హెల్పర్ యూనియన్ నాయకులు

7న పాఠశాలలో పండుగ..!

విద్యార్థులు, తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం : కలెక్టర్ ఆనంద్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్య, సదుపాయాలు, కల్పించేందుకు ఈనెల 7న విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ ఒ. ఆనంద్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశానికి జిల్లాలోని బడి పిల్లల తల్లిదండ్రు లందరూ తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. శనివారం జిల్లాలోని 2604 పాఠశాలల్లో జరగబోవు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం,నాణ్యతతో కూడిన చదువుల కోసం ఈ సమావేశాలు ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. అభ్యాసన వ్యవస్థలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశాలు ముఖ్యమైన భాగమని, పిల్లలకు గల బలాలు, బలహీనతలపై చర్చించుకోవడానికి, తద్వారా వారి ఎదుగుదలకు ఉపయోగ పడుతాయన్నారు. జిల్లాలోని ప్రతి పాఠశాలకు జిల్లాస్థాయి, మండల స్థాయి, గ్రామస్థాయి అధికారులు హాజరవుతారన్నారు. అలాగే తల్లులకు ముగ్గుల పోటీలు, తల్లిదండ్రులకు టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహిస్తామన్నారు. పిల్లలకు పెర్ఫార్మెన్స్ కార్డ్స్ అందజేస్తామన్నారు. అదేవిధంగా గుర్తించిన 42 పాఠశాలల్లో ఆరోగ్య పరీక్షలు కూడా నిర్వహించి హెల్త్ కార్డ్స్ అందజేస్తామన్నారు. ఈ సమావేశాలకు ప్రత్యేకంగా కలెక్టరేట్లో వివిధ శాఖల సిబ్బందితో ఆరోజు ఉదయం 6 నుంచి సాయంత్రం 6 వరకు పనిచేసే విధంగా ప్రత్యేక కంట్రోల్ రూమ్ సైతం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణ కోసం రూ.48 లక్షలు కేటాయించామన్నారు.ప్రతి మండలానికీ ఒక స్పెషల్ ఆఫీసర్ ను నియమించామన్నారు.


మీడియాతో మాట్లాడుతున్న కలెక్టర్ ఓ ఆనంద్

సోమశిల పరిధిలో జాగ్రత్త

సోమశిల ప్రాజెక్టు నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని, ప్రస్తుతానికి ఎటువంటి ప్రమాదం లేదన్నారు. పెన్నా నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాబోయే 48 గంటల వరకు పెన్నా పరిసర ప్రాంతాల ప్రజలు నదిలోకి దిగవద్దని సూచించారు. జిల్లాలో వర్షాలు తగ్గుముఖం పట్టాయని, పైనుండి వచ్చే నీటిని ఆధారపడి విడుదల ఉంటుందన్నారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి ఆర్. బాలాజీ రావు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలి

ప్రజాశక్తి-కందుకూరు :మండలంలోని కోవూరులో మండల వ్యసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో ప్రపంచ మృత్తికా దినోత్సవం ఆత్మ ఒంగోలు సౌజన్యంతో రైతులకు భూసార పరీక్షా ఫలితాల విశ్లేషణ పత్రాలను కందుకూరు సహాయ వ్యవసాయ సహాయకులు పి .అనసూయ రైతులకు పంపిణీ చేశారు. అనసూయ మాట్లాడుతూ భారత ప్రభుత్వం ప్రాజెక్టు ద్వారా కేంద్రీయ విద్యాలయ స్కూల్ కందుకూరు ప్రిన్సిపాల్ అర్జున్ సింగ్ స్కూల్ పిల్లల ద్వారా సోయిల్ స్కూల్ హెల్త్ ప్రోగ్రాం ప్రాజెక్టు ద్వారా మట్టి నమూనాలను సేకరించే పద్ధతి, పరీక్షించే విధానాలను , నేల ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు ఈ ప్రోగ్రామ్ వల్ల వివరించారు. కషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఐ వెంకటేష్, మండల వ్యవసాయాధికారి వి రాము,.ఇంటిగ్రేటెడ్ వ్యవసాయ లాబ్ కందుకూరు వ్యవసాయ అధికారిని వి.గీతాప్రకాష్ మాట్లాడారు. తదుపరి సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ పి అనసూయ, కేంద్రీయ విద్యాలయం స్కూల్ కందుకూరు విద్యార్థులచే రైతులకు భూసార పరీక్షా విశ్లేషణ పత్రాలను పంపిణీ చేశారు.


కషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు మయాంక్, జె.జ్యోతి, శ్రీరంగ మరియు కేంద్రీయ విద్యాలయం స్కూల్ టీ జి టీ టీచర్ కె. పథ్వీరాజ్, ఆత్మ ఒంగోలు ఎ టీ ఎం. రామి రెడ్డి. కోవూరు గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం.నాగరాజు మరియు గ్రామ పెద్దలు నాదెండ్ల వెంకట రమణయ్య, ఎన్. మాధవ పాల్గొన్నారు.

రైల్వే అండర్‌పాస్ కింద నిలిచిన నీరు

ప్రజల రాకపోకలకు ఇబ్బందులు - ప్రణాళిక లేకుండా నిర్మించడమే కారణం : సిపిఎం


ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్

రైల్వే అధికారుల నిర్వాకం వల్ల గుడ్లూరు మండలం రావూరు రైల్వే అండర్ పాస్ నిర్మాణానికి పెట్టిన రూ. 6 కోట్లు వృథా అయ్యాయనిసిపిఎం నాయకులు విమర్శించారు. ప్రజల రాకపోకల కోసం అండర్ పాస్‌ను రూ. 6 కోట్లతో నిర్మించారు. అయితే వర్షాల కారణంగా 8 అడుగుల నీరు చేరి రాకపోకలకు మారిందది. దీంతో సిపిఎం గుడ్లూరు ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతినిధి బందం గురువారం పరిశీలించింది. రావూరు రైతు బాలి బోయిన వెంకట్రావు ను అడిగి సమాచారం సేకరించారు. రైల్వే అధికారులు సమగ్ర ప్రణాళిక లేకుండా అండర్ పాస్ నిర్మించడ వల్ల ఈ పరిస్థితి తలెత్తిందనిసిపిఎం ఏరియా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, ఏరియా కమిటీ సభ్యులు కొట్టే వెంకయ్య, సిపిఎం నాయకులు నూతలపాటి వెంకటేశ్వర్లు విమర్శించారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు దీనిపై కేంద్ర రైల్వే మంత్రితో చర్చించి పరిష్కారం చూడాలని వారు విజ్ఞప్తి చేశారు.


నిలిచిన నీటిని పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

సమగ్ర వివరాలు నమోదు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు : సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివద్ధి కోసం ప్రభుత్వం నుంచి అవసరమైన ప్రణాళికలను రూపొందించేందుకు సమగ్ర వివరాలను నమోదు చేయాలని, ఎమ్.ఎస్.ఎమ్.ఈ మొబైల్ యాప్ ద్వారా పరిశ్రమల సమాచారాన్ని ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని సచివాలయం కార్యదర్శులకు నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్ ఆదేశించారు. మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ప్రైస్ (ఎమ్.ఎస్.ఎమ్.ఈ) సర్వే నిర్వహణకు రూపొందించిన మొబైల్ యాప్ విధానం గురించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ శిక్షణను సచివాలయ మహిళా పోలీసు, వెల్ఫేర్ కార్యదర్శులు, మెప్మా విభాగం సిబ్బందికి స్థానిక కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడారు. నూతన పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం అందించేందుకు, పారిశ్రామికవేత్తలకు తోడ్పాటు కల్పించేందుకు సమగ్రమైన విధివిధానాలను రూపొందించేలా సర్వేలో వివరాలను నమోదు చేస్తున్నామని తెలిపారు. నగర పాలక సంస్థ టి.పి.ఆర్.ఓ బాలకష్ణ, డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ఐ.పి.ఓ శామ్యూల్, మెప్మా విభాగం సి.ఎమ్.ఎమ్, సి.ఒ లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నందన్

చెరువులకు జలకళ..

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు డివిజన్లో గత ఆదివారం రాత్రి ప్రారంభమైన వర్షాలు గురువారం వరకు కొనసాగుతూనే ఉన్నాయి. కందుకూరు ఇరిగేషన్ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న చెరువులన్నీ దాదాపుగా నిండాయి. మోపాడు చెరువు పూర్తిగా నిండటంతో గేట్లు ఎత్తి నీటిని బయటకి గత రెండు రోజులుగా వదులుతున్నారు. బుధవారం నుంచి మోపాడు చెరువుకు సంబంధించిన ఏడు గేట్లను ఎత్తి నీటిని బయటకు వదిలడంతో,గురువారం ఎర్రవాగు ఉరకలెత్తి ప్రవహించడంతో కందుకూరు –గుడ్లూరు మధ్య రాకపోకలు స్తంభించాయి. కందుకూరు నుంచి కావలి వైపు నడిచే ఆర్‌టిసి బస్సులను అధికారులు దాదాపుగా రద్దు చేశారు.కందుకూరు నియోజకవర్గ రైతాంగానికి ఆయువు పట్టు అయినా రాళ్లపాడు రిజర్వాయర్‌కు నీరు 19 అడుగులకు చేరింది. 21 అడుగుల సామర్థ్యం కలిగిన రాళ్లడు రిజర్వాయర్‌కు ఇప్పటికే 19 అడుగుల మట్టానికి నీరు రావడంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎంఎల్‌ఎ ఇంటూరి గేశ్వరరావు సూచించారు.


మోపాడు చెరువు గేట్లు ఎత్తి నీరు బయటకు వదులుతున్న దృశ్యం

మురుగు తొలగించరూ..

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని కోటారెడ్డి హాస్పిటల్ ఏరియాలో పలు ప్రాంతాలు మురుగు నీటి నిండిపోయి దుర్గంధం వెదజల్లుతోంది. దోమలకు నిలయాలుగా మారాయి. ప్రైవేటు వ్యక్తుల ఖాళీ స్థలాలు దశాబ్దాలు తరబడి వదిలి వేయటం వల్ల వర్షాలకు పడిన నీళ్లతో పాటు, మురుగు నీరు చేరి, పిచ్చి మొక్కలు, చిల్లచెట్లు గుట్టల గుట్టలగా పెరిగి చుట్టుపక్కలున్న నివాస ప్రాంతాల ప్రజలకు అసౌకర్యంగా తయారయ్యాయి. ఖాళీ స్థలాల్లో నిలబడిన నీళ్లు వల్ల చుట్టుపక్కల ఉన్న వాళ్ళ ఇళ్ల గోడలు నాని దెబ్బతింటున్నాయి. ఈ విషయంపై అనేక పర్యాయములు మున్సిపల్ అధికారుల దష్టికి దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం లేదు. తక్షణం మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టి ప్రజా ఆరాగ్యోనాఇ్న కాపాడాలని కోరుతున్నారు.



త్వరితగతిన నివేదిక ఇవ్వాలి : ఎంఆర్‌పిఎస్

నెల్లూరు :ఎస్‌సి రిజర్వేషన్ల వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రాజీవ్ రంజన్ ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు పేర్కొన్నారు. గురువారం జిల్లా ఎంఆర్‌పిఎస్ అనుబంధ సంఘాల సమీక్ష జిల్లా అధ్యక్షులు సూరిపాక ఉదయ్ కష్ణ మాదిగ అధ్యక్షతగా వహించారు. నాగరాజు మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ, పరిశీలకులుగా ఎం ఎస్ పి జాతీయ నేత సొట్ట నరేంద్ర బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుడ్డు రామకృష్ణ పాల్గొన్నారు. రాజీవ్‌రంజన్‌కమిషన్‌ను త్వరితగతిన ఇవ్వాలి పేర్కొన్నారు. ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ సీనియర్ నాయకులు ఉన్నారు.

జెవివి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- కావలి: కావలి ఎమ్మెల్యే దగుమాటి. వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో టివి ఎస్ మెమోరియల్ నూతన సంవత్సర క్యాలెండరును గురువారం ఆవిష్కరించారు. ముందుగా టి.వి.ఎస్. మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు శాలువా పూల మొక్కను బహూకరించి ఎంఎల్ఏను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ట్రస్ట్ గురించి ఆసక్తిగ చైర్మన్ తోట. వెంకటేశ్వర్లును అడిగి తెలుసుకొని, మీ సేవా కార్యక్రమాలు ముందుముందు కావలి పట్టణం పరిసర ప్రాంతాలలో ఉధృతంగా కొనసాగించాలని తెలియజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ తోట. వెంకటేశ్వర్లు, సెక్రటరీ గాదిరెడ్డి. హరినాధ్, ట్రెజరర్ వేమూరు పాటి. మాధవ, లోక్ సత్తా నాయకులు మరియు సామాజిక కార్యకర్త అయినటువంటి ఎం. మాలకొండా రెడ్డి, ట్రస్ట్ సభ్యులు గుణకల. శివయ్య, ప్రియదర్శిని మహిళా మండలి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు ఎస్. కె.ఖాదర్‌బీ పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

రెవెన్యూ సదస్సుకు 35 అర్జీలు

ప్రజాశక్తి-ఉదయగిరి: శకునాలపల్లి సచివాలయంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు గురువారం 35 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ ఎం సుభద్ర పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సును శకునాలపల్లి సచివాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సంబంధించిన భూములలో మార్పులు చేర్పులు అలాగే సరిహద్దుల సమస్యలు రీ సర్వేలో పొరపాట్లు తదితర సమస్యలపై పంచాయతీ ప్రజల నుండి 35 అర్జీలను సేకరించారు. ఎక్కువమంది గ్రామ ప్రజలు ప్రభుత్వ భూమి కావాలని దరఖాస్తులను ఇచ్చారని తెలిపారు. అనంతరం బిజ్జంపల్లి మైనార్టీల భూములను పరిష్కరించాలని రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్యతో బాధితులు తహశీల్దార్ కు దరఖాస్తు అందజేశారు. కార్యక్రమంలో ఆర్ ఐ సురేంద్ర, కార్యదర్శి కరీముల్లా, విఆర్ఒ, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి కుటుంబానికి న్యాయం చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :రాయచోటి పట్టణంలో కొత్తపల్లి ఉర్దూ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల దాడిలో ఇజాజ్ అహ్మద్ షనే ఉపాధ్యాయుడు మతి చెందడంతో ఆత్మకూరు మండల ఫ్యాప్టో శాఖ మౌనం పాటించి నిరసన తెలిపారు. ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన సమావేశంలో పాల్గొన్న ఫ్యాప్టో నెల్లూరు జిల్లా శాఖ చైర్మన్ ఏ సురేంద్రరెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో పరిసరాలలో గుట్కా, గంజాయి వంటి విష సంస్కతిని ప్రభుత్వం అరికట్టాలని, విచారణ నిర్వహించి బాధిత కుటుంబంలోకి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫ్యాప్టో ప్రతినిధులు అంకయ్య, ఖాదర్ బాష, నరేంద్రరెడ్డి, హెచ్ హరికష్ణ, బీసుధాకర్, జె కొండయ్య, సీహెచ్ శివకుమార్ రెడ్డి, రాఘవరెడ్డి, పి పెంచలయ్య, సుధాకర్ రెడ్డి, మాలకొండయ్య, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-వింజమూరు

రాయచోటి పాఠశాలలో బుధవారం ఓ ఉపాధ్యాయుని పైన ముగ్గురు విద్యార్థులు కలిసి దాడి చేయగా అపస్మారక స్థితిలోకి వెళ్లి మృతిచెందిన విషయం విధితమే. ఈ దాడికి కారకులైన వారిని వెంటనే శిక్షించాలని రాష్ట్ర ఫ్యాప్టో శాఖ నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగానే వింజమూరు ఎంఇఒకు నిరసన పత్రాన్ని అందజేశారు. ఈ దాడిని హేయమైన చర్యగా ఉపాధ్యాయులు ఖండించారు. ఈ దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో నాయకులు చెంచులు బాబు యాదవ్, మోహన్ రెడ్డి, వీరాంజనేయులు, వెంకటేశ్వర్ రెడ్డి, ప్రసాద్, రమణారెడ్డి, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.



ఆటపాటలతో విద్యాబోధన ఆకర్షిస్తుంది..

ప్రజాశక్తి-ఉదయగిరి: ఆటపాటలతో విద్యాబోధనను విద్యార్థులకు అందించడంతో ఆకర్షిస్తుందని మండల విద్యాశాఖ అధికారి 1 షేక్ మస్తాన్ వలి పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దుర్గం పల్లి పాఠశాలను ఆయను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి విద్యార్థుల అభ్యసన సామర్థ్య నైపుణ్యాలను తెలుగు, గణిత విషయాలలో పరిశీలిస్తూ విద్యార్థులు ఆటపాటల ద్వారా గేయాలు నీతి పద్యాలను అభినయంతో పాడుట పరిశీలించి విద్యార్థులను, ప్రధానోపాధ్యాయులు షేక్ జాఫర్ అహ్మద్ ని, ఉపాధ్యాయుడు వెంకట్ రెడ్డి ని అభినందించారు. మండల విద్యాశాఖ అధికారి వారు స్వయంగా అభినయంతో ఒక గేయమును పాడి విద్యార్థులకు నేర్పించారు. విద్యార్థులతో కలిసి రాగిజావ సేవిస్తూ రుచిగా ఉందని ఇంకా రుచి కోసం కొద్దిగా ఏలకులు వేయవలెనని నిర్వాహకులకు సూచించారు. మనబడి మన భవిష్యత్ పనులను నాణ్యతగా చేసిన ప్రధానోపాధ్యాయులను అభినందించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులు భోజనం రుచిగా ఉందని అనడంతో పరిశీలించి సంతృప్తి చెందిన మండల విద్యాశాఖ అధికారి వారు స్వయంగా విద్యార్థులకు భోజనవడ్డిస్తూ నిర్వాహకులను అభినందించారు. అనంతరం పాఠశాల అన్ని రికార్డులను పరిశీలించారు.


మాట్లాడుతున్న ఎంఇఒ షేక్ మస్తాన్ వలి

ప్రశంసాపత్రం అందజేత

ప్రజాశక్తి-కావలి: ప్రపంచ వాలంటీర్స్ డే సందర్భం గా గురువారం నెల్లూరు లోని కస్తూరిబా కళాక్షేత్రం, నెహ్రూ యువ కేంద్ర జిల్లా కార్యాలయంలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో రహీం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, సి.ఎ.సి.ఎల్. నెల్లూరు జిల్లా కన్వీనర్, ప్రపంచ మానవ హక్కుల అవగాహనా సంఘం దక్షిణాంధ్ర రీజినల్ ఛైర్మెన్ మొహమ్మద్ అబ్దుల్ అలీం కు 2023-2024 గాను యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, భారతప్రభుత్వం, నెహ్రూ యువ కేంద్ర నెల్లూరు వారిచే "బెస్ట్ వాలంటరీ సర్వీస్" ప్రశంసా పత్రంను నెహ్రూ యువ కేంద్ర యూత్ ఆఫీసర్ డాక్టర్ మహేందర్ రెడ్డి, సెట్నెల్ సీఈవో బి.శ్రీనివాసరావు, మేనేజర్ అబ్దుల్ గయాజ్ అహ్మద్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

పేటలో పారిశుధ్యం అధ్వానం..
నిద్రావస్థలో అధికారులు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: ఎఎస్ పేట పంచాయతీ పరిధిలోని పలు వీధులలో మురుగు కాలువలు, ఉర్దూ పాఠశాల సమీపంలో ఉన్న కాలువలు క్లీన్ చేయకుండా గాలికొదిలేశారని పలువురు వాపోతున్నారు. కేవలం దర్గా సెంటర్ నుంచి మెయిన్ రోడ్డు వరకే కాలువలు క్లీన్ చేస్తూ కాలయాపన చేస్తున్నారు. ఇతర వీధులలో పంచాయతీ వారు కాలువలు క్లీన్ చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని , చెత్త బండి అన్ని వీధులలో తిరిగి చెత్తను సేకరించాలని స్థానిక వార్డ్ నెంబర్ వైసిపి నాయకులు కొల్లా వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ఉన్నతాధికారులు ఈ విషయాన్ని గ్రహించి పారిశుధ్య మెరుగునకు కృషిచేయాలని కోరారు.


చెత్తతో నిండిన సైడు కాలువ


కొల్లా వెంకటేశ్వర్లు

పిఎం జన సురక్ష పథకంపై అవగాహన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: మండల పరిధిలోని స్త్రీ శక్తి భవనంలో స్థానిక కెనరా బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పిఎం జన సురక్ష పథకంపై అవగాహన కార్యక్రమం పొదుపు మహిళలతో జరిగింది. ఈసందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వ పథకాలైన పిఎం జేజేబి వై, పిఎం ఎస్బి వై, ఏపీ వై,ఎస్ఎస్‌వై గురించి వివరించారు. అదేవిధంగా పొదుపు మహిళలు తీసుకున్న ఎస్ హెచ్ జి రుణాలు క్రమం తప్పకుండా నెలవారి చెల్లించాలని, మా బ్యాంకులో వ్యవసాయ రుణాలు , అధిక మొత్తంలో బంగారు రుణాలు, వ్యవసాయ రుణాలు ఇస్తున్నామని ఈ అవకాశాన్ని పొదుపు మహిళలు వినియోగించుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో బ్యాంక్ ఆఫీసర్ దీప్తి ఓజా, అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ శిబి చక్రవర్తి, సీసీలు వర కుమారి, లత, సుభాషిణి, అకౌంటెంట్ మాధవి, విఒఎలు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.
టిడిపి నేతలు ఉన్నారు

ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గుచూపాలి

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలో పొగాకు సాగు చేయుచున్న రైతులు ప్రత్యామ్నాయ పంటలైనటువంటి శనగ, జొన్న, నువ్వులు వంటి ఆహార పంటలను సాగు చేసినట్లయితే ప్రభుత్వ ప్రోత్సాహం లభిస్తుందని వరికుంటపాడు, కొండాయపాలెం గ్రామాలలో నిర్వహించిన సదస్సులో వ్యవసాయ అధికారి రవికుమార్ తెలిపారు. మనదేశంలో పొగాకు ధర, ఇతర పొగాకు పండించే ప్రధాన దేశాలైన బ్రెజిల్, చైనా, జింబాబ్వే వంటి దేశాల పొగాకు ఉత్పత్తులు నిలువలు పై ఆధారపడి ఉంటుంది కాబట్టి పొగాకు పండించే రైతులు సాగు విస్తీర్ణాన్ని తగ్గించుకొని ఇతర లాభదాయక పంటలను సాగు చేయుటకు ఆసక్తి చూపాలని తెలిపారు. పొగాకు ప్రత్యామ్నాయ పంటలైనటువంటి శనగకు క్వింటాలకు రూ.5650 , జొన్నకు రూ. 3421, కందికి రూ.7550, నువ్వులకు రూ. 9267 ప్రభుత్వ మద్దతు ధర లభిస్తుంది కాబట్టి రైతులు పొగాకు సాగు నియంత్ర చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఏఈఓ కోటేశ్వరరావు నాయక్, వ్యవసాయ సహాయకులు చంద్రశేఖర్, శారద, రైతులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వ్యవసాయాధికారి

ప్రభుత్వ భూమిని అధికారులు స్వాధీనం చేసుకోవాలి

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం రియల్టర్లు ఆక్ర మించిన 120 ఎకరాల పైచిలుకు ప్రభుత్వ భూములను రెవెన్యూ మున్సిపల్ అధికారులు వెంటనే స్వాధీనం చేసుకొని ఆయా ప్రదేశాలలో సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానిక జర్నలిస్ట్ క్లబ్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గత రెండు నెలల క్రితం మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ కావలి పట్ట ణంలో వివిధ సర్వే నెంబర్లలో కొంతమంది రియల్టర్లు రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ప్లాట్లు వేసి అమ్మేసినట్లు తెలిపిన విష యం తెలిసిందే అన్నారు.కొందరు సచివాలయాలలో టైమ్ అయిపోయిందని కొందరు చెప్తున్నారని అలా ఏమి లేదని ఎవరైనా అప్లై చేసుకోవచ్చు అని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా రైతు సంఘం నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఐ పట్టణ కార్యదర్శి కొప్పర్తి నాగరాజు, సిపిఐ నాయకులు చేవూరు కొండయ్య తదితరులు పాల్గొన్నారు .


మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి 'దామా'

తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల
సమావేశాన్ని విజయవంతం చేయండి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మున్సిపల్ పరిధిలోని ఈనెల ఏడవ తేదీ శనివారం మండలంలోని ప్రతి పాఠశాలలోనూ జరగనున్న మెగా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం విజయవంతంగా నిర్వహించడానికి మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ కోరారు. ఈ కార్యక్రమ వివరాలు తెలియజేయడానికి గురువారం మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లతో ఎంపీడీఓ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల పనితీరును మరింత మెరుగుపరచడానికి ప్రజల భాగస్వామ్యం కల్పించి పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించడం జరుగు తుందని, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కలసి పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా తగు ప్రణాళికలను గురించి కూడా చర్చిస్తామని తెలిపారు. నోడల్ అధికారులుగా నియమించబడిన మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పంచాయతీ కార్యదర్శులు పాఠశాలల ఆవరణలో తమ క్లాప్ మిత్రుల ద్వారా శానిటేషన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని కోరారు. కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి శ్రీనివాసరావు, మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

Notice to State Objections to Draft of Document
(0R.21, R.34 C.P.C)
IN THE COURT OF THE HON'BLE JUDGE FAMILY COURT CUM VIIITH ADDITIONAL DISTRICT JUDGE, PRAKASAM DISTRICT AT ONGOLE
E.P.No. 42/2024 IN O.S.No. 107/2016

Between:
Puli Vijayalakshmi - DHR/ Plaintiff
And
Vaigandla Srinivasulu, and others - JDRs/Defendants

To,
R1. Vaigandla Srinivasulu, S/o **Seshagiri,**
R/o D.No.8-11-1, Pendem Vari Street, Kavali, SPSR Nellore District.

Take notice that the decree-holder in the above suit presented an application to this Court that the Court may execute on your behalf a deed of sale whereof a draft is hereunto annexed, of the immovable property specified hereunder, and that the **13th day of December 2024** is appointed for the hearing of the said application, and that you are at liberty to appear on the said day and to state in writing any objections to the said draft.

Description of Property

Prakasam District Registration Kanigiri Sub-Registration, Kanigiri Panchayat, Kanigiri Village, Sri Satyanarayana Nagar, Patta No.378, Korumetta Sy. No.424/1A an extent of Ac1-96 cents and Sy No.424/18 an extent of Ac.0-63 cents, total Ac.2-59 cents, which was divided into the plots named as Sri Satyanarayana Nagar - and the plots are described as follows: **1st Item:** Boundaries to Plot No.1 and 2 within the following boundaries: East : Land relating to Sy.No.425, South : 37 links wide way, West : 30 links wide way, North : land relating to Sy.No.411, Within the above boundaries East to West on south 85 links, North 70 links, North to south 94 links, total extent Ac 0-07 1/3 cents or 0-029 Hect. Or 345sq.yards or 289 sq. meters of vacant site. **2nd Item:** Boundaries to Plot No. 3, 4, 5 within the following boundaries: **East :** Land relating to Sy.No.425, **South :** Land relating to Sy.No.424/2, **West :** 30 links wide way, **North :** 37 links wide way. Within the above boundaries East to West on south 110 links, North 90 links, North to south 139 links, total extent Ac.0-139 cents or 0-056 Hect. Or 673 sq. yards or 543 sq. meters of vacant site. **3rd Item:** Boundaries to Plot No.6, 7 and 8 within the following boundaries: **East :** 30 links wide way, **South :** Land relating to Sy. No.424/2, **West :** Plot No.15, 14, 13, **North :** 37 links wide way, Within the above boundaries East to West on south 70 links, North to south 133 links, total extent Ac.0-091/4 or 0-037 Hect. Or 448 sq. yards or 374 sq. meters of vacant site. **4th Item:** Boundaries to Plot No.9, 10, 11, 12 within the following boundaries: **East :** 30 links wide way, **South :** 37 links wide way, **West :** 45 links wide way, **North :** Land relating to Sy. No.411, Within the above boundaries East to West 140 links, North to South 92 links, total extent Ac.0-13cents or 0-05 Hect. Or 623 sq, yards or 521 sq. meters of vacant site. **5th Item:** Boundaries to Plot No.15 within the following boundaries: **East :** Plot No.6, **South :** Land relating to Sy. No: 424/2, **West :** 45 Links wide way, **North:** Plot No.14, Within the above boundaries East to West 70 links, North to South 43 links, total extent Ac.0-03cents or 0-12 Hect. Or 145 sq yards or 121-42 sq. meters of vacant site.**6th Item:** Boundaries to Plot No.16, 17, 18, 23, 24, 25 within the following: boundaries: **East :** 45 links wide way, **South :** Land relating to Sy. No.424/2, **West :** 30 Link wide way, **North :** 37 links wide way, Within the above boundaries East to West 140 links, North to squth 129 links, total extent Ac.0-18cents or 0-073 Hect. Or 871 sq. yards or 729 sq. meters of vacant site. **7th Item:** Boundaries to Plot No.19, 20, 21, 22 within the following boundaries: **East :** 45 links wide way, **South :** 37 links wide way, **West :** 30 links wide way, **North :** land relating to Sy.No.411, Within the above boundaries East to West 140 links, North to south 92 links, total extent Ac.0-13cents or 0-05 Hect. Or 623 sq. yards or 521 sq. meters of vacant site. **8th Item:** Boundaries to Plot No.26, 27, 28, 33, 34, 35 within the following boundaries. **East :** 30 links wide way, **South :** Land relating to Sy No.424/2, **West :** 30 links wide way, **North :** 37 links wide way, Within the above boundaries East to West 140 links, North to south 129 links, total extent Ac.0-18cents or 0-073 Hect. Or 871 sq, yards or 729 sq. meters of vacant site. **9th Item:** Boundaries to Plot No.29, 30, 31, 32 within the following boundaries: **East :** 30 links wide way, **South :** 37links wide way, **West :** 30 links wide way, **North :** 37 links wide way, Within the above boundaries East to West 140 links, North to south 92 links, total extent Ac.0-13cents or 0-05 Hect. Or 623 sq. yards or 521 sq. meters of vacant site. **10th Item:** Boundaries to Plot No.36, 377, 38, 43, 44, 45within the following boundaries: **East :** 30 links wide way, **South :** Land relating to Sy, No: 424/2, **West :** 30 links wide way, **North :** 37 links wide way, Within the above boundaries East to West 140 links, North to south 134 links, total extent Ac.0-188cents or 0-076 Hect. Or 908 sq, yards or 759 sq. meters of vacant site. **11th Item:** Boundaries to Plot No.39, 40, 41, 42 within the following boundaries: **East :** 30 links wide way **South :** 37 links wide way, **West :** 30 links wide way, **North :** land relating to sy. No.411, Within the above boundaries East to West 140 links, North to south 92 links, total extent Ac.0-13cents or 0-05 Hect. Or 623 sq. yards or 521 sq. meters of vacant site. **12th Item:** Boundaries to Plot No. 46, 47, 48 within the following boundaries: **East :** 30 links wide way, **South :** Land relating to Pachava Venkata Lakshmi, **West :** 30 links wide way, **North :** 37 links wide way, Within the above boundaries East to West 70 links, North to south 150 links, total extent Ac.0-009cents or 0-0365 Hect. Or 448 sq, yards or 374 sq. meters of vacant site. **13th Item:** Boundaries to Plot No. 49, 50 within the following boundaries: **East :** 30 links wide way, **South :** 37 links wide way, **West & North :** land relating to Pachava Venkata Lakshmi, Within the above boundaries East to West 70 links, north to south 92 links, total extent Ac.0-064cents or 0-026 Hect. Or 312sq, yards or 261 sq. meters of vacent site. Items 1 to 13 an extent of Ac.1-55 cents or 0-62 Hect: Or 7502 sq. yards or 6274 sq.mts.

Out of the all the above items 30% of the share belongs to first defendant/Jdr

డ్రాఫ్ట్ సేల్ డీడ్
తేదీ నెల 2024వ సంవత్సరమున

వ్రాయించుకున్నవారు: ప్రకాశం డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్, కనిగిరి సబ్ రిజిస్ట్రేషన్, కనిగిరిమండలం, కనిగిరి కొత్తపేట నివాసం, **పులి శ్రీనివాసుల రెడ్డి** భార్య **విజయలక్ష్మి, వ్రాయించియిచ్చినవారు:** శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కావలి, కావలి మండలం కావలి టౌను నివాసం పెండెంవారి వీధి డోర్ నెంబర్ 8-11-1.**వాయిగుండ్ల శేషగిరి** కుమారుడు **శ్రీనివాసులు** అనువారుల తరుపున ఒంగోలు 8వ అదనపు జిల్లా జడ్జి గారైన శ్రీయుతలు గారున్ను వారి స్థానియులును. షెడ్యూల్ దాఖల ఆస్తి వాయిగుండ్ల శ్రీనివాసులు అనువారు వాయిగుండ్ల శ్రీనివాసరావు మరియు మువ్వల రంగనాయకులు, పెండ్యాల శివరామకృష్ణ దరిశి వనజ అనువారులు నలుగురు కలిసి లోగా 13-12-2007 దిన షేక్ నాయబ్ రసూల్ తండ్రి రాజసాహెబ్ వగైరాల తరపున కొనుగోలు చేసి శ్రీ కనిగిరి సబ్ రిజిస్టర్ ఆఫీసులో 1వ పుస్తకము డాక్యుమెంట్ నెంబర్ 8068/2007 న విక్రయ పత్రము ద్వారా పూర్తి హక్కు కలిగిన షెడ్యూల్ ఆస్తిని అంకణము 1కి రూ.15,000/-లు వంతున 281.375 అంకణముల ఖాళీ స్థలం రూ.42,19,875/-లకు విక్రయించేటట్లు ఏర్పాటు చేసుకుని సదురు విక్రయధనములోనికి గాను అడ్వాన్సుగా రూ10,00,000/-లురొక్కం చెల్లించినందున స్థిరాస్తి విక్రయఖరారు అయిన అగ్రిమెంటు మీ పరంగా 10-4-2013 తేదీన వ్రాయించి యిచ్చియున్నారు. దరిమిలా 30-5-2013 దిన రూ.6,00,000/-లు మరియు 23-6-2013న రూ10,00,000/-లునీవద్ద తీసుకుని అగ్రిమెంటు పుస్తున నమోదు పరిచయున్నారు కొరవ క్రయ దనము తీసుకొనక రిజిస్టర్ చేయనందుకు మీరు లాయరునోటీసుతో సహా పంపించి దరిమిలా ఒంగోలు 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో O.S.No.107/2016 నంబరున దావా చేయగా 8-7-2022 దిన లోకఅదాలత్ ఒంగోలులో. 200 అంకణములు లేదా 1600 చ.గ. అవుట్ ఆఫ్ 281.375 అంకణములు లేదా 2250.6 చ. గ. లలో నీవు తీసుకోను లాగున ఒప్పందము అయినందున సదురు ఒప్పందము ప్రకారం వాయిగుండ్ల శ్రీనివాసులు అనువారి మీద అవార్డు కాబడియున్నది. మువ్వల శ్రీరంగనాయకులు పెండేలా శివరామకృష్ణ దరిశి వనజ అనువారుల మీద దావ వదులుకోవడం అయినది O.S.No.107/2016 డిక్రీ షరతులు ప్రకారం O.S.No.107/2016 నెంబరున 1వ ప్రతివాది అయిన వాయిగుండ్ల శ్రీనివాసులుకు, గాను ఒంగోలు 8వ అదనపు జిల్లా జడ్జి అయినా నేను విక్రయ రిజిస్టరు చేయడమైనది ఈరోజు నుండి నీవు సంపూర్ణ హక్కులతో స్వేచ్ఛగా అనుభవించుకోవలసినది యిందున గురించి వాయిగుండ్ల శ్రీనివాసులు గాని ఆయన వారసులుకు గాని ఎటువంటి పేచీలు అభ్యంతరములు పెట్టుకొనుటకు హక్కులేదని నిర్వివాదమైన ఆస్తి అని నీకు విక్రయము రిజిస్టర్ చేయడమైనది.

షెడ్యూలు : పైన తెలియపరిచిన Description of property లో చూపబడిన ఆస్తి

వాయిదా తేది: **13-12-2024**

ఒంగోలు
తేది: **04-12-2024**

ఇట్లు
ఇనకొల్లు వేంకటేశ్వర్లు
చక్కా బాలచెన్నయ్య
పెన్నా నాగరాజు
అడ్వకేట్స్, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-వింజమూరు: రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు మీ గ్రామ సభల్లో పాల్గొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలియజేశారు.

ప్రజాశక్తి-జలదంకి: రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని పంచాయతీలలో నాయకులు కార్యకర్తలు గ్రామసభల్లో పాల్గొని సమస్యల పరిష్కారానికి కషి చేయాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాష్ట్రం ప్రగతి వైపు పరుగులు

ప్రజాశక్తి-ఉదయగిరి: కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలో ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామిక ప్రగతి వైపు పరుగులు తీస్తున్నదని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచల బాబు యాదవ్ పేర్కొన్నారు. .కార్యక్రమంలో మండల కన్వీనర్ బయన్న,, జిల్లా మైనారిటీ నాయకులు షేక్ రియాజ్, సందాని, మాజీ కన్వీనర్ బొజ్జ నరసింహులు, అంబటి మస్తాన్ కొండయ్య పాల్గొన్నారు.

పంటలపై శిక్ష

ప్రజాశక్తి-ఉలవపాడు: మండల కేంద్ర మైన రైతు భరోసా కేంద్రం 2లో ఉద్యాన శాఖ వారి ఆధ్వర్యంలో మామిడి రైతులకు పంటపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉద్యాన శాఖ అధికారి బి. జ్యోతి మాట్లాడుతూ గత వారంలో తుపాను కారణంగా కురిసిన అధిక వర్షానికి తీసుకోవాల్సిన చర్యలు గురించి ఆమె వివరించారు. మామిడి తోటల్లో నీళ్లు నిలవ లేకుండా చేసుకోవాలని వాతావరణం లో తేమశాతం అధికంగా ఉండటం వలన మ్యాంగో క్యాటర్ పిల్లర్స్ గోంగిలీ పురుగులు అధికమై నష్టం చేకూరుతుందని అన్నారు.

భోజన ప్యాకెట్లు వితరణ

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణం నివాసులు సంయుక్త సేవా సంస్థ చిన్నారి సభ్యులు చిన్నారి సి హెచ్. శ్రీ నిధిపుట్టినరోజు సందర్భంగా గురువారం కావలి పట్టణం పరిసర ప్రాంతమైన బుడంగుంట ఇందిరమ్మ కాలనీలోని నక్కలోళ్లకు భోజనం ప్యాకెట్లు అందజేశారు. ఈసందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ చిన్నారి సి హెచ్ శ్రీ నిధి పుట్టినరోజు సందర్భంగా పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు

ప్రశంసాపత్రం అందజేత

ప్రజాశక్తి-దగదర్తి: మండల పరిధిలోని శ్రీరామాపురం గ్రామ పంచాయితీ కి చెందిన ప్రిన్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇండ్ల కృష్ణయ్య సేవలకు గురువారం నెల్లూరు నెహ్రూ యువ కేంద్రం జిల్లా యూత్ ఆఫీసర్ మహేంద్రా రెడ్డి ప్రశంసా పత్రం అందజేశారు. ప్రపంచ వాలంటీర్ల దినోత్సవం పురస్కరించుకొని నెల్లూరు నెహ్రూ యువ కేంద్రంలో జిల్లాలో ని వివిధ యువజన సంఘాల నాయకులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆయనకు ప్రశంస పత్రం అందజేసినట్లు తెలిపారు.ఈ ఏడాది మొక్కలు నాటడం, పరిసరాలు పరిశుభ్రత స్వచ్ఛభారత్ చేపట్టడం రక్తదాన కార్యక్రమాలు చేసినందుకు ప్రశంసలు అందా యన్నారు. కార్యక్రమంలో యువజన సర్వీసుల శాఖ ఇన్‌ఛార్జ్ సిఇఒ శ్రీనివాసరావు సూపరింటెండెంట్ అహ్మద్ గయాజ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసులకు ఘన నివాళులు

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం, ముంగమూరుకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యాన్న బత్తిన వెంకటేశ్వర్లు, బావ వంతేరు శ్రీనివాసులు పెద్దకర్మ ముంగమూ రులో గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని శ్రీనివాసులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, సీనియర్ టిడిపి నాయకులు సుధీర్, మాజీ ఎంపీటీసీ చిలకపాటి వెంకటేశ్వర్లు, ఎన్నాబత్తిన వెంకటేశ్వర్లు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, తిరివీధి ప్రసాద్, డాకా శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ కావ్యకృష్ణారెడ్డి

డిఎస్‌పిని కలిసిన శ్రీకాంత్ యాదవ్

ప్రజాశక్తి-వరికుంటపాడు: టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పోలిబోయిన శ్రీకాంత్ యాదవ్ గురువారం కావలి డి.ఎస్.పి శ్రీధర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. గత ప్రభుత్వంలో అక్రమంగా టిడిపి నాయకులు, కార్యకర్తలపై కేసులు బనాయించారని వాటిని పరిశీలించి అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరారు.



తీరప్రాంత వాసులకు అండగా ఉంటా

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: తీర ప్రాంతంలోని మత్స్యకారులకు, గిరిజనులకు ఎప్పుడు తమ అండదండలు ఉంటాయని ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఏ.ఆర్. డి. ఎన్ఆర్జిఎస్ సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన ఇంటర్ ఫేస్ మీటింగ్ విత్ కోస్టల్ కమ్యూనిటీస్, మైనింగ్ వర్కర్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బావి తరాలకు మంచి పర్యావరణం అందించాలనే ఉద్దేశంతో తమకు ఈ బాధ్యత అప్పగించారన్నారు.

పెన్నాలో ఈతకెళ్లి విద్యార్థి మృతి

ప్రజాశక్తి-విడవలూరు: మండల పరిధిలోని ముదిగుర్తి గ్రామంలో మైఖేల్ (14)అనే విద్యార్థి గురువారం ఇద్దరూ మిత్రులతో కలిసి పెన్నా నదిలో సరదాగా ఈత కొట్టేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో మైఖేల్ కు ఈత రాకపోవడంతో పెన్నా నదిలో గుంతలో చిక్కుకున్నాడు. గ్రామస్తులు గ్రామ రెవెన్యూ అధికారికి సమాచారం అందించడంతో పోటాహుటిన నదిలో గ్రామస్తుల సహకారంతో బాలుడిని కాపాడి కోవూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా బాలుడు మృతి చెందాడు. పోలీస

పాలీ టెక్‌ఫెస్ట్ ప్రారంభం

ప్రజాశక్తి-కావలి: "స్థానిక కావలి రుద్రకోటలో గురువారం "నెల్లూరు రీజియన్ పాలీ టెక్‌ఫెస్ట్ 2024 "నిపాలిటెక్నిక్, కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట కృష్ణా రెడ్డి ప్రారంభించారు. ఈసిఈ,ఈఈఈ , మెకానికల్, సివిల్, కంప్యూటర్ ఇంజినీర్ మొదలైన వివిధ ప్రభుత్వ,మరియు ప్రైవేట్ పాలిటెక్నిక్‌ల నుండి 170 మంది పాల్గొనే 56 వినూత్న ప్రాజెక్టులు ప్రదర్శనకు ఉంచబడ్డాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాంకేతికనైపుణ్యాలు పెంపొం దించు కోవాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు.ంలు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: మండలంలోని కుడితిపాలెం గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న మద్యం సీసాలను గురువారం ఇందుకూరుపేట ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జీవి ప్రసాద్ రెడ్డి స్వాధీనం చేసుకు న్నారు. అనాధికారంగా 16 మద్యం సీసాలను తరలిస్తున్న గంగపట్నం శేషాద్రి ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ ప్రసాద్ రెడ్డి తెలిపారు.

ప్రజాశక్తి-దగదర్తి: మండలం పరిధిలోని దామవరం పంచాయతీ చెందిన నారాయణపురంలో అక్రమంగా బెల్ట్ షాప్ నిర్వహిస్తానని తెలియడంతో దగదర్తి ఎస్ఐ జంపాని కుమార్ మెరుపు దాడి చేసి ఒక వ్యక్తి నుంచి 16 బాటిళ్ల స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎవరైనా గాని అక్రమంగా బెల్ట్ షాపు నిర్వహిస్తే అట్టి వారిపై పిడి యాక్ట్ నమోదు చేయబ డుతుందని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఇంట్లో చోరీ

ప్రజాశక్తి-కోవూరు: ఇంటిలో ఎవరూ లేరని తెలుసుకున్న గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తలుపులు పగుల గొట్టి చోరికి పాల్పడిన సంఘటన మండలంలోని పడుగుపడులో గురువారం చోటుచేసుకుంది.పోలీసుల కథనం మేరకు.. పడుగుపాడు ధాత్రి గ్రీన్ హోమ్ లో నివాసముంటున్న అమీనాబి ఆమె కూతురు ఇంటికి గత మూడు నెలలక్రితం వెళ్లింది. అప్పటనుంచి ఆమె ఇంట్లో ఎవరు లేరు. అది గమనించిన దుండగులు చోరీకి పాల్పడ్డారు .ఇంటి తలుపులు పగులగొట్టి 9 సవరల బంగారు ఆభరణాలు చోరిచేసినట్లు బాధితులు తెలిపారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పల్లకి సేవలో వెంగమాంబ

ప్రజాశక్తి-దుత్తలూరు :మండలం కేంద్రమైన నర్రవాడ గ్రామంలో వెలసియున్న వెంగమాంబ పేరంటాల అమ్మవారి దేవస్థానంలో గురువారం ఆలయ అర్చకులుచే ఉదయం అభిషేకం కార్యక్రమం, ప్రత్యేక చందన అలంకారం, కుంకుమార్చన మరియు ఉ 11.00లకు పల్లికిసేవ, మహనైవేద్యం కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

In The Court of The senior Civil Judge, Kavali
I.P.No : 14/2018

Between :
Kothuru Bhanu priya - Petitioner
Vs
V. Madhu and others - Respondents

To,
R15) **P.Narasareddy,** Pullareddy nagar, near Gottipati Kondapa Naidu Kalyana mandapam, Kavali town, SPSR Nellore Dt.
R31) **K.Madhavarao,** Working as teacher, cell :9849608731: Opposite to Pothuraju gari house, corner street, Viswasanthi School Hostel, Janatha peta South, Kavali.
R32) **M.Kavitha,** Door No.9-25-53, Janatha pet North, Opposite Abhi Study Circle, Kavali. SPSR Nellore Dt. అనువారికి,

ఈ పిటిషన్‌లో పిటిషనరు నోటీసు నిమిత్తం **తే.17-12-2024**దికి వాయిదా వేయబడి ఉన్నది. ఆ దినం **పగలు 10.30.గం.లకు** పై కోర్టు వారి ఎదుట మీరు హాజరై, అక్షేపణలు తెలుపుకొనవచ్చు. లేని యెడల మీ పరోక్షమందు ఎక్స్ పార్టీగా తీర్మానించబడును.

ఇట్లు,
యన్.యస్ .కిరణ్ కుమార్,
పిటిషనర్ తరుపు న్యాయవాది, కావలి.

CHIEF Judge
Before the Motor Accident Claims Tribubal at Chennai
M.C.O.P.No. 5586 of 2019

1. **Kamujala Madhava**
2. **Kanjula Konda Reddy** - Petitioners

Versus

1. **Mr. Prasad.K**
2. **United India Insurance Company Limited,** Shilling Building, 134, Greams Road, Nungambakkam, Chennai-600006. - Respondents

Notice to 1st Respondent

Mr. Prasad.K, S/o **Govinda Reddy,**
26-2-1638, Chanukya Puri Colony,
Vedayapalem, Nellore,
Andhra Pradesh - 524004.

Sir,
Please take notice that the above case has been posted to **10.12.2024** for your appearance, appear in person or through your pleader, failing which the matter will be decided in your absence.

J.Sathya,
Advocate
Counsel for Petitioners, Chennai.